అసంపూర్తిగా వంటశాల

● ఆరుబయట వంటలు
● వంట ఏజెన్సీ మహిళలకు తప్పని తిప్పలు

కురవి: మండలంలోని సూదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో వంటశాల నిర్మాణపనులు అసంపూర్తిగా వదిలేశారు. మన ఊరు–మన బడి పథకం కింద కిచెన్ షెడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయి. పిల్లర్లు కట్టి, స్లాబ్ వేసిన అనంతరం బిల్లులు రాకపోవడంతో నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేశారు. దీంతో పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టే ఏజెన్సీ మహిళలు ఆరుబయట (అసంపూర్తి భవనం ముందు) వంటలు వండాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కన్పించడం లేదు. దీంతో నిధులు రాకపోవడంతో వంటశాల పనులు అసంపూర్తిగా మిగిలిపోయి ఉత్సవ విగ్రహంలా దర్శనమిస్తుంది. ఆరుబయట వంటలు వండుతూ మహిళలు అవస్థలు పడుతున్నారు. రెండు రోజుల నుంచి వర్షాలు పడుతుండడంతో ఇబ్బందులు పడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్నారు. కట్టెలతో వంటలు వండుతుండడం, వానకు తడుస్తూ ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి ఆరుబటయ వంటలు వండకుండా ఉండేందుకు నిధులు మంజూరి చేసి అసంపూర్తి పనులను పూర్తి చేసి అప్పగించాలని పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.


చెట్లకింద ఏర్పాటు చేసిన పొయ్యిలు

ప్రజాస్వామ్య పరిరక్షణకు నిరంతర పోరాటం

● కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రామ్మూర్తి

నెహ్రూసెంటర్: దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలతో కలిసి కేవీపీఎస్ ఉద్యమాలు నిర్వహించాలని సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి పిలుపునిచ్చారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లాస్థాయి శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా పెట్టుబడిదారి సమాజంలో దోపిడీ పద్ధతులపై ఎస్ఎం మల్లారెడ్డి, సంఘం నిర్మాణం– కర్తవ్యాలు అంశంపై డి.రాంమూర్తి తరగతులను బోధించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా, రద్దు చేసే కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. దేశంలో దళితులు ఏస్థాయిలో ఉన్న అవమానాలు మాత్రం తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను ఉన్నతవర్గాలకు దోచిపెడుతున్నారని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకోవడంతోపాటు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు జరిగేలా చూపడాలని అన్నారు. ఈ తరగతుల్లో చీపిరి యాకయ్య, జిన్న లచ్చయ్య, చింత ఎల్లయ్య, మందుల మహేందర్, శేషం ప్రశాంత్, పులిపాటి నాగరాజు, వెంకట్‌రాములు, బాణాల ఎల్లయ్య, రేణుక, రాణి, శాంతకుమారి, శెట్టి సుజాత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దుడ్డెల రామ్మూర్తి

గార్లచెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలి

గార్ల: గార్ల పెద్దచెరువు శిఖం భూమలకు హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం గార్లలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టిబోయిన శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీతంపేట సమీపంలో గార్ల పెద్దచెరువుకు చెందిన శిఖం భూములు ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. కబ్జాకు గురవుతున్నా శిఖం భూముల్లో హద్దులు ఏర్పాటు చేసి చెరువులో అక్రమంగా తవ్విన బావులను పూడ్చివేయాలన్నారు. నాయకులు నరసింహారావు, వీరస్వామి, నాగరాజు, మల్లయ్య, సర్వన్, సక్రు, మాన్య, గణేష్, సత్యం, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి విశ్వ పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న వామపక్షపార్టీల నాయకులు

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

యువత చెడు వ్యసనాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పలువురు పోలీసు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సూచించారు. గురువారం మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీలు నిర్వహించారు. విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి డ్రగ్స్ వాడడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.
– సాక్షి నెట్‌వర్క్


తొర్రూరు: బస్టాండ్ సెంటర్‌లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎస్పీ కృష్ణకిశోర్


నెల్లికుదురు: జూనియర్ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్సై, ప్రిన్సిపాల్


మహబూబాబాద్ అర్బన్: ర్యాలీలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్


గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ భిక్షపతి


దంతాలపల్లి: మండల కేంద్రంలో ర్యాలీ చేపడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


పెద్దవంగర: పెద్దవంగరలో ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ఛత్రపతి సాహు మహరాజ్ జయంతి

మహబూబాబాద్ అర్బన్: ఛత్రపతి సాహు మహరాజ్ జయంతిని గురువారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛత్రపతి చిత్రపటానికి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇసంపల్లి ఉపేందర్ పూల మాల వేసి నివాళులర్పించారు. జిల్లా ఇన్‌చార్జ్ దార ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నాగన్న, విజయ్‌కాంత్, వీరస్వామి, నరేష్‌నాయక్, వెంకన్న, వీరన్న పాల్గొన్నారు.

గూడూరు: ఛత్రపతి సాహుమహారాజ్ ప్రజాస్వామ్యవాది, సంఘసంస్కర్త అని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో గురువారం ఛత్రపతి సాహు జయంతి వేడుకలను నిర్వహించారు. వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, బాలయ్య, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొమ్మాలునాయక్, శ్రీపాల్‌రెడ్డి, మంగీలాల్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రభుత్వ విద్యా విధ్వంస విధానాలను వ్యతిరేకించాలి

నెల్లికుదురు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను మానుకోవాలని, దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత కోరారు. తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్‌వద్ద ఈ నెల 27న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం మండలంలోని ఆలేరు ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్, ఎంఈఓ రాందాస్, సైదులు పాషా, భిక్షపతి, జయప్రకాశ్ పాల్గొన్నారు.

బయ్యారం: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నేడు హైదరాబాద్‌లో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల ప్రధానకార్యదర్శి బాణోత్ భావ్‌సింగ్ పిలుపునిచ్చారు. గురువారం బయ్యారంలో ధర్నా పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రామేశ్వరరావు, కొమిరె ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, వనజ, లక్ష్మయ్య, లావణ్య, ఉపాధ్యాయులు రవీందర్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

పాలిటెక్నిక్ కాలేజీలో ప్రవేశాలు ప్రారంభం

కేసముద్రం: కేసముద్రంలో కొత్తగా మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలలో 2025–26 విద్యాసంవత్సరానికి పాలిసెట్ ద్వారా ప్రవేశాలు ప్రారంభమైనట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టం, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మ్యాచింగ్ లెర్నింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఈవీ టెక్నాలజీ నాలుగు కోర్సులు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హతగల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఓపెన్‌స్కూల్‌లో..

బయ్యారం: పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో 2025–26 విద్యాసంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ప్రారంభమైనట్లు బయ్యారం బాలుర ఉన్నత పాఠశాల అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ కె.భిక్షంగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని తెలిపారు.

జలదోపిడీకి పాల్పడుతున్న ఖమ్మం మంత్రులు

● బయ్యారం పెద్దచెరువుకు గోదావరిజలాలు తేవాలని ఆందోళన
● తహసీల్ ఎదుట వామపక్ష పార్టీల నాయకుల ఆందోళన

బయ్యారం: సమైఖ్యాంధ్రలో అప్పటి పాలకులు చేసిన జలదోపిడీని మించి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు జలదోపిడీకి పాల్పడుతున్నారని వామపక్షపార్టీల నాయకులు ఆరోపించారు. బయ్యారం పెద్దచెరువుకు గోదావరిజలాలు తేవాలని కోరుతూ న్యూడెమోక్రసీ, సీపీఎం, మాస్‌లైన్, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు గౌని ఐలయ్య, మండా రాజన్న, జగ్గన్న, సారిక శ్రీను మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం పెద్ద చెరువుకు గోదావరి జలాలు అందిస్తామని నాటి సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజాప్రతినిధుల అసమర్థత వలన గోదావరి, మున్నేటి నీటిని కృష్ణాపరివాహక ప్రాంత ఆయకట్టు స్థిరీకరణకు ఖమ్మం మంత్రులు తరలిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బయ్యారం పెద్దచెరువుకు గోదావరి జలాలు తీసుకొచ్చి రిజర్వాయర్‌గా చేయటంతోపాటు బయ్యారం, గార్ల మండలాల్లోని రైతులకు సాగునీరు అందించాలన్నారు. నాయకులు మధు, సూర్యం, వీరభద్రం, భిక్షం, నాగేశ్వరరావు, రాకేష్, యాకన్న, వెంకన్న, కళింగరెడ్డి, పద్మ, చంటి, లచ్చయ్య, దేవేందర్ పాల్గొన్నారు.


ఆందోళన నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

ఆటోను ఢీకొన్న ద్విచక్రవాహనం

● యువకుడి మృతి.. ఇద్దరికి గాయాలు
● మానుకోట శివారులో ఘటన


అరవింద్(ఫైల్)

మహబూబాబాద్ రూరల్ : ముందు వెళ్తున్న ఆటోను ఓ ద్విచక్రవాహనం వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి మహబూబాబాద్ పట్టణ శివారులో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్బ్లేడు గ్రామానికి చెందిన చారి నాగేశ్వరరావు, దుర్గమ్మ దంపతులు కొన్నేళ్ల క్రితం మానుకోటకు వలస వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. వీరి కుమారుడు అరవింద్ (23) బస్టాండ్ సమీపంలో టీ స్టాల్ నిర్వహిస్తున్నాడు. గురువారం సాయంత్రం పట్టణా నికి చెందిన జల్ల మహేందర్ ఆటోలో వేమునూరు వైపునకు వెళ్తున్నాడు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి గాంధీపురానికి చెందిన భూక్య హుస్సేన్ బైక్‌పై అతివేగంగా వచ్చి ఆటోను వెనుక నుంచి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో అరవింద్ అక్కడికక్కడే మృతిచెందగా మహేందర్‌కు స్వల్ప, హుస్సేన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో 108 పైలెట్లు వీరన్న, బంగారి ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న రూరల్ సీఐ సర్వయ్య, బ్లూకోల్ట్స్ సిబ్బంది రాజు, హుస్సేన్ ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేస్తున్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి


కొలిపెల్లిలో మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

పెద్దవంగర: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లె బాట నిర్వహించారు. ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ... పేదలకు మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, నాయకులు జాటోతు నెహ్రూనాయక్, గంజి విజయ్‌పాల్‌రెడ్డి, పాడిశెట్టి సైదులు, రంగు మురళి, నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలి

గార్ల: సీజనల్‌వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. లక్ష్మణ్‌నాయక్, రమేష్, గణేష్, ఖాదర్‌బాబా, మురళి పాల్గొన్నారు.


ఎంపీడీఓ వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

దోర్నకల్: మండలంలోని తోడేళ్లగూడెం గ్రామ శివారులో విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన పగడాల వెంకటేశ్వర్లుకు చెందిన గేదె బుధవారం మేతకు వెళ్లి గురువారం గ్రామ సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై మృతి చెంది కనిపించింది. పాడిగేదె విలువ రూ.50 ఉంటుందని వెంకటేశ్వర్లు తెలిపారు.

6 ఇసుక ట్రాక్టర్లు సీజ్

నెల్లికుదురు: అక్రమంగా ఇసుక తరలిస్తున్న 6 ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు తహసీల్దార్ చందా రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని ఆకేరు వాగులోంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో గురువారం వెళ్లి చూడగా 6 ఇసుక ట్రాక్టర్లు ఇసుక లోడు చేసుకుని ఆకేరు వాగులోంచి తరలిస్తుండగా సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

గంజాయి పట్టివేత

దంతాలపల్లి: మండల కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో తిరుగుతున్న వ్యక్తుల నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు. ఆయన తెలపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో గురువారం అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి కేజీ 200 గ్రాముల గంజాయి లభ్యమైందని తెలిపారు. గంజాయి స్వాధీనం చేసుకుని ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

దోర్నకల్: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దోర్నకల్ హెడ్ కానిస్టేబుల్ సైదులు గురువారం తెలిపిన వివరాల ప్రకారం.. సీరోలు మండలం అందనాలపాడు శివారు సీత్లా తండాకు చెందిన దారావత్ సైదులు(42) కుటుంబ కలహాల నేపథ్యంలో బుధవారం రాత్రి ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు సైదులును మహబూబాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

టై, బెల్టుల పంపిణీ

కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా స్పూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో అయినవోలు ఉపేందర్ స్మారకార్థం విద్యార్థులకు టై, బెల్టులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ మేకల కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాగీరు నిరంజన్, ఉపాధ్యాయులు షౌకత్ అలీ, సత్యనారాయణ, దివ్యజ్యోతి, నరేందర్, మాధవ్, ఉదయ్‌కృష్ణ పాల్గొన్నారు.


విద్యార్థులతో సొసైటీ బాధ్యులు

సంక్షిప్త సమాచారం..

మిల్స్‌కాలనీ సీఐకి శుభాకాంక్షలు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం వీరారం గ్రామానికి చెందిన బొల్లం రమేష్ వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ సీఐగా ఇటీవల బాధ్యులు చేపట్టాడు. ఈ సందర్భంగా వీరారం మాజీ సర్పంచ్ దుస్స నర్సయ్య, తాళ్ల కురుణాకర్, గుండు నాగభూషణం గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఐ సస్పెన్షన్‌పై నిరసన

దోర్నకల్: ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణను సస్పెండ్ చేయడంపై గురువారం స్థానిక గాంధీ సెంటర్‌లో భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సంఘం జిల్లా యూత్ కన్వీనర్ దాసరి నానియాదవ్ మాట్లాడుతూ.. సస్పెన్షన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గూడూరు: రైతు సంక్షేమమే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమనేది రైతు భరోసా నిధుల పంపిణీతో ప్రజలకు అర్థం అయిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కందిక కృష్ణ అన్నారు. మండలంలోని గుండెంగలో గురువారం సీఎం చిత్రపటానికి పాలాభిషేక చేశారు.

'నకిలీ' నుంచి రైతులను కాపాడాలి

దోర్నకల్: నకిలీ విత్తనాలు, ఎరువుల నుంచి రైతులను కాపాడాలని రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జల దేవేందర్ కోరారు. నకిలీ ఎరువులు, విత్తనాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన అనంతరం తహసీల్దార్ ఇమ్మానియల్‌కు వినతిపత్రం అందించారు. వెంకటనారాయణ, చిలకారెడ్డి, లింగ్యా, ఉపేందర్, భాస్కర్, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

దంతాలపల్లి: వానాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఎంఎల్‌హెచ్‌పీ మహేశ్వరి సూచించారు. కుమ్మరికుంట్లలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. సూపర్‌వైజర్ బీమానాయక్, ఏఎన్ఎంలు సుభద్ర, అనూష, ఆశాలు సమత, స్వరూప, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌లో మోసం

గూడూరు: బొద్దుగొండ శివారులోని పెట్రోల్‌పంప్‌లో పెట్రోల్ తక్కువ వస్తుందనే అనుమానంతో కొందరు వాహనదారులు గురువారం తూనికలు కొలతల శాఖ ఇచ్చిన లీటరు, అర లీటర్ పెట్రోల్ పావుల ద్వారా నీటిని.. అనంతరం పెట్రోల్‌ను కొలిచి, బంక్‌లో పెట్రోల్, డీజిల్ తక్కువగా వస్తుందని గ్రహించారు. ఈ కొలతలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

పీఆర్సీ ప్రకటించాలి

మహబూబాబాద్ అర్బన్: ఉపాధ్యాయుల, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, పీఆర్సీలను ప్రభుత్వం విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానోతు హరినాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిర నగర్ ప్రైమరీ పాఠశాలలో గురువారం సభ్యత్వ నమోదు నిర్వహించారు.

క్లుప్తంగా

'ఇందిరమ్మ' లబ్ధిదారులకు ఇసుక కూపన్లు

బయ్యారం: మండలంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు చిన్నగూడూరు నుంచి ఉచితంగా ఇసుకను తోలుకునేందుకు కూపన్లు ఇస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు తీసుకొచ్చే ట్రాక్టర్ల నంబర్లను పంచాయతీ కార్యదర్శులు తీసుకొని హౌజింగ్ ఏఈ ధ్రువీకరణతో తమ కార్యాలయంలో లెటర్ అందజేయాలని తెలిపారు. కార్యదర్శులు ఇచ్చిన లెటర్ ఆధారంగా చిన్నగూడూరు నుంచి ఇసుక తోలుకోవడానికి అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

పాఠశాలకు విరాళం

తొర్రూరు: పట్టణంలోని అంబేడ్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలకు తొర్రూరు మాజీ సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్ రూ.10 వేలు విరాళంగా అందించాడు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి సమక్షంలో గురువారం డివిజన్ కేంద్రంలో పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు. పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు సైతం అందించేందుకు ఆయన ముందుకొచ్చారు. తొర్రూరు కేంద్రంగా ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లల అభివృద్ధికి పాటుపడుతున్న వందేమాతరం ఫౌండేషన్‌కు రూ.20 వేల విరాళం అందించినట్లు రాజేష్‌నాయక్ తెలిపారు.

బీజేపీతోనే సామాన్యులకు న్యాయం

తొర్రూరు: బీజేపీతోనే సామాన్యులకు న్యాయం సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సాయినగర్‌కు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో బాలాజీ సేవా సంస్థ వ్యవస్థాపకుడు నర్కుటి సంతోష్‌తో పాటు పలువురు పార్టీలో చేరగా రామ్మోహన్‌రెడ్డి ఆహ్వానించారు. నాయకులు రాంబాబు, రచ్చకుమార్, పల్లె కుమార్, కొలుపుల శంకర్, గట్టు రాంబాబు, మంగళపల్లి యాకన్న, రాజ్‌కుమార్, చలపతిరాజు, సాయిముఖేష్, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

కేసముద్రం: మున్సిపాలిటీకి చెందిన హమాలీ కార్మికుడు ఆది యాకయ్య ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు గురువారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో బాధిత కుటుంబానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావు, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, రావుల మురళీ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్, వెంకన్న, రాజు, యాకయ్య పాల్గొన్నారు.

పర్వతగిరిలో..

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎదల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బాధిత కుటుంబానికి గురువారం ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు సైతం కొంత నగదు అందజేశారు.

వర్షానికి కూలిన ఇల్లు



మహబూబాబాద్/ మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ 25వ వార్డు పరిధిలోని జగన్ కాలనీలో నివాసం ఉంటున్న కోమటి వెంకన్న ఇంటి పైకప్పు కూలింది. గురువారం కురిసిన వర్షానికి ఇల్లు కూలిపోయిందని వెంకటన్న విలపిస్తూ తెలిపాడు. కూలుతున్న సమయంలో గమనించడంతో ప్రాణనష్టం తప్పిందని, ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆదుకోవాలని కోరాడు.

పదోన్నతి కల్పించాలి

మహబూబాబాద్ అర్బన్: గెజిటెడ్ హెచ్ఎంలకు, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు అడక్వసి అక్వైరింగ్, క్వాలిఫికేషన్ లేకుండా షెడ్యూల్‌తో సంబంధం లేకుండా పదోన్నతి కల్పించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో గురువారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు డీఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బద్రు, జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్, జిల్లా నాయకులు మోహన్ నాయక్, చౌహాన్, గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: జూలై 3న లంబాడీ హక్కుల పోరాట సమితి (నంగారభేరి) ఎల్‌హెచ్‌పీఎస్ 28వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ లక్ష్మణ్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ పిలుపునిచ్చారు. ఆవిర్భావ సభ కరపత్రాలను గురువారం మహబూబాబాద్‌లోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆవిష్కరించారు. రవినాయక్, శ్రీనివాస్, పవన్, మంగీలాల్, గోలియా నాయక్, పాండునాయక్ పాల్గొన్నారు.